నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
17వ వసంతంలోకి
ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు 8

## కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

### - నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మద్దూరు మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్‌తో కలిసి శనివారం నారాయణపేట జిల్లాలోని కొత్తపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం కార్యాలయంలో ఎన్ని రిజిస్ట్రేషన్‌లు వచ్చాయి ఇసుక కోసం ఎన్ని అనుమతులు ఇచ్చారనే విషయాన్ని తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేనిది ఇసుకను తరలించకుండ తగిన జాగ్రతలు తీసుకోవాలని తహసిల్దా ర్‌ను ఆదేశించారు. ఆలాగే కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహసీల్దార్, అనిల్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్, మహేష్ తదితరుల ఉన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ , పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ స్వరాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ రాజశేఖర్, పిఏసీఎస్ చైర్మన్ సుభాన్, వైస్ చైర్మన్ బాబర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కో ఆప్షన్ మెంబెర్ ముబీన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబూ రమన్ గౌడ, బిఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, గడ్డం కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నసీర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోవిందు, కౌన్సిలర్లు మురళి,నాగిరెడ్డి, శ్రీనివాసులు, నరహరి శ్రీనివాసులు, మహేష్, శ్రీమన్నారాయణ, నాగరాజు, సర్పంచులు కోటేష్, రంజిత్, బంగి సుదర్శన్, రామయ్య, కుర్మన్న, ప్రభాకర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, చిన్నరాముడు, హనుమంత్ రెడ్డి, మన్యం, భగీరథ వంశీ, గోపాల్, వేణు, రంగస్వామి, పూడూర్ చెన్నయ్య, నరేందర్ రెడ్డి, ధర్మానాయుడు, అన్వార్, గాంధీ, గోనెగండ్ల జగదీశ్, ప్రవీర్, ముబీన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లే-అవుట్లు

# సరిగ్గా ఉంటేనే ఆమోదం

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్‌బిపాస్ ద్వారా మొత్తం 11 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. 11 లో కేవలం రెండు మాత్రమే అన్ని నిబంధనలకు లోబడి ఉన్నందున ఆమోదించి మిగిలిన (9) లే అవుట్లు నిబంధనల అనుసారం లేవని కమిటీ ద్వారా తిరస్కరణకు గురి అయ్యాయి. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్లో ఉన్నాయో పరిశీలించారు. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్, సెప్టిక్ ట్యాంక్, మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి రెండింటికీ మాత్రమే కమిటీ ఆమోదం పొందినవి. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రజలు డి.టి.సి.పి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్లలోనే ప్లాట్లు కొనాలని, అక్రమ లే అవుట్ లు కచ్చా లే అవుట్ లలో ప్లాట్లు కొని సమస్యలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఈ ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి నరేంద్ర కుమార్, రోడ్లు భవనాలు శాఖ నుండి దేశ్యా, మున్సిపల్ కమిషనర్ విజయ్ భాస్కర్, తహశీల్దార్లు యాదగిరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు కోరారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్‌నందు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 3,990 మంది, రెండవ సంవత్సరం 4,575 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 8,567 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని , ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్.టి.సి అధికారులు ప్రత్యేక బస్సులను 7:00 గం.లకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేసినచో చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టుబడే విద్యార్థులకు రానున్న పరీక్షలో అనర్హులవుతారని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ చంద్రకళ ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జ్ డి.ఈ.ఓ ఇందిర, ఆర్.టి.సి డి ఎం మంజుల, డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, పోలీసు శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల చిన్నారి మిస్సింగ్ ఘటనపై జిల్లా జడ్జి సీరియస్

### - నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు ఆదేశం





**పాలమూరు మేజర్ న్యూస్**: గత వారం రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి వద్ద ఆరు నెలల చిన్నారి మిస్సింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. పాపిరెడ్డి సీరియస్ గా స్పందించారు. జిల్లా జనరల్ ఆసుపత్రిని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన ఆరు నెలల చిన్నారి రాత్రి వేళలో తప్పిపోయిన విషయంలో ఆసుపత్రి వర్గాల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో ఈనెల 7న జరిగిన ఆరు నెలలు చిన్నారి మిస్సింగ్ సంఘటనకు సంబంధించి జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ జీవన్ ను పూర్తి వివరాలపై ఆరా తీశారు. సిసి ఫుటేజ్ లు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జనరల్ ఆస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిపై వెంటనే చర్యలకు ఆదేశించారు. ఆస్పత్రి వర్గాలు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.సంధ్యారాణి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హరికుమార్ జిల్లా జడ్జి వెంట ఉన్నారు.

## పెయింటింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్,** సైన్స్ దినోత్సవ సంబరాలలో భాగంగా నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో చిన్న చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్ దివ్య జిల్లాస్థాయిలో రెండవ బహుమతిని గెలుచుకున్నారు. పాఠశాల విద్యార్థిని దివ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనందున జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు నరసింహులు గౌడ్. మహమ్మద్ ముక్తార్ కృష్ణయ్య. జ్ఞానేశ్వర్ సింగ్ శ్రీకాంత్. సాయిలు గౌడ్. కృష్ణయ్య. జ్యోతి కుమారి శ్యామల. రజిత. వరలక్ష్మి. ప్రమీల. భార్గవి అతియా. హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఐ శివకుమార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ శివకుమార్‌ను చీకరు చెట్టు తండా గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకడవత్ గోపాల్ నాయక్, పాత్లావత్ కిషన్ నాయక్, పాత్లావత్ కంధర్ నాయక్, భాష నాయక్, తావుర్య నాయక్, రాజు నాయక్, చందర్ నాయక్‌లుమర్యాదపూర్వకంగాకలిసి,శాలువాతోఘనంగా సన్మానించారు.

## అమ్మపల్లిలో కంపౌండ్ వాల్ కూల్చివేత



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం ఓ వ్యక్తి నిర్మించిన కంపౌండ్ వాల్ వివాదాస్పదానికి దారి తీసింది. కంపౌండ్‌ను రహదారి స్థలంలో నిర్మించారని గ్రామస్తులు తన స్థలంలో నిర్మించుకున్నానని ఇంటి కంపౌండ్ వాల్ నిర్మించిన వ్యక్తి పలుమార్లు ఘర్షణకు దిగారు. ఈ వివాదం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి దగ్గరికి వెళ్లడంతో పాటు పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణపై కేసు కూడా నమోదైంది. చివరికి రాజీ కుదిరి శనివారం కంపౌండ్ వాల్‌ను కూల్చివేయడంతో సమస్య సద్దుమణిగింది. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మరికొంతమంది గ్రామస్తులు రహదారిని చదును చేయడంతో రోడ్డు విశాలంగా మారింది.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట 3వ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని దేవాలయం దగ్గర బ్రహ్మణులు ప్రత్యేక పూజలు , హెూమాలు , అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఈ వేడుకల్లో పాల్గొని బొడ్డెమ్మలు, కోలాటాలతో వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలు, మెకానిక్ బుచ్చన్న, తిరుపతయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు







**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి జెండా వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. అనంతరం రాజాపూర్ ముఖ్య కూడలిలో పలువురికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు, బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అంధుల పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాలమూరు మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోసీన్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మెట్టుగడ్డలోని అంధుల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోసీన్ ఖాన్ తదితరులు పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహమూద్, నాయకులు మోహన్ బాబు, హాఫీజ్ ఇద్రీస్, తఖీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానం నిర్వహించిన బంగారు వెంకటేష్

రాజాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన మహెూత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్చర్ల పట్టణంలోని శ్రీ సత్యశ్వర సేవా ఆశ్రమంలో రాజపూర్ మండల భారత రాష్ట్ర సమితి యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నీళ్లు,నిధులు నియామకాలు, కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని నిరంతర శ్రామికుడు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజల మనిషి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ అని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు పనులు పంపిణీ చేసినట్లు వెంకటేష్ తెలిపారు. రాష్ట సాధన కోసం ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకూడదని సచ్చే వరకు కొట్లాడి అందరికి సహకారంతో రాష్టం సాదించిన కెసిఆర్ జన్మదినం సందర్భంగా మానసిన దివ్యంగులకు అన్నదానం నిర్వహించడం అదృష్టంగా భవిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్ గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జి విజయ్ కుమార్,యువ నాయకులు పాత బజార్ శివ,కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్,శివ ప్రసాద్ శివ రాజేష్ హరీష్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం

## - రెడ్ క్రాస్ నటరాజ్‌కు కృతజ్ఞతలు - ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు





**పాలమూరు మేజర్‌న్యూస్ :** ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామానికి చెందిన శివ కృష్ణ కరెంట్ షాక్‌కు గురవడంతో శనివారంమృతి చెందారు. యువశక్తి ఫౌండే షన్ అధ్యక్షులు కాగితాల మధు అతని కుటుంబ సభ్యులతో నేత్ర దానం చేయాలని సూచన మేరకు మృత దేహాన్ని వెంటనే మహబూబ్నగర్ ప్రభుత్వ జనరల్ అసువత్రి కి తరలించి నేత్రాలను ఎల్ వీ ప్రసాద్ ఐ క్లినిక్ కి దానం చేయడం జరిగింది. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ మరణానంతరం మరొకరికి చూపునిచ్చే అవకాశం పొందాలంటే నేత్రదానమే మంచి మార్గమని,మనిషి చనిపోయిన 6 గంటల లోపు నేత్రదానం చేయడం వల్ల తాను చనిపోతూ కూడా మరొకరి జీవితాల్లో బ్రతికి ఉంటాడని తెలియజేశారు. షాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ కుటుంబ సభ్యులకు, షాపూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 308 మందికి చూపు కలిగేలా చేశారని,నేత్రదానం చేసి అంధులకు చూపు కల్పించడం చాలా అభినందనీయం అని శివ కుమార్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, గ్రామ సర్పంచ్ బాల ఆంజనేయులు గౌడ్, గణేష్ ఐ క్లీనర్ శివకుమార్, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడేబల్లూర్ మేరి మెమోరియల్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గా భవాని, కలెక్టర్‌గా అంకిత, డిప్యూటీ కలెక్టర్‌గా జ్ఞానేశ్వరి, డీఈవోగా రవి, వారితో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకారీయ,పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి : మార్కెట్ కార్యదర్శి భగవంతు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మార్కెట్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భగవంతు తెలిపారు. శనివారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మార్కెట్ లో షాప్ నెంబర్ 4 పోల శ్రీధర్ అనే వ్యక్తి కి అద్దెకు ఇవ్వడం జరిగిందని, కొన్ని ఏండ్ల నుండి నేటి వరకు లైసెన్స్ రెన్యువల్ చేసుకోలేదని పేర్కొన్నారు, లైసెన్సు రెన్యువల్ చేసుకోలేదని నోటీసు ఇవ్వడం జరిగిందని, నోటీసు తిరస్కరించడంతో రిజిస్టర్ పోస్టు చేయడం జరిగిందన్నారు, నోటీసు కు సమాధానం ఇవ్వకుండా మీడియా ను అడ్డుపెట్టుకొని తప్పుడు వార్తలు రాస్తూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వెల్లడించారు, నాలుగో నెంబర్ షాపు పై శ్రీధర్ తక్కువ అద్దె చెల్లిస్తూ బయటి వ్యక్తులకు ఎక్కువ అద్దెకు ఇచ్చి మార్కెట్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నడని పేర్కొన్నారు, లైసెన్సు రెన్యువల్ చేసుకోనందున శ్రీధర్ ను డిఫాల్టర్ గా గుర్తించడం జరిగిందని, త్వరలో షాప్ ఖాళీ చేయిస్తామన్నారు, ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తప్పనిసరిగా తమ లైసెన్స్ లను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, లేనియెడల మార్కెట్ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డిని నూతనంగా ఎన్నుకున్నట్లు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు డి నారాయణ అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న తిరుపతిరెడ్డిని మాజీ అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు.

## ఇంటర్నల్ మార్కుల పరిశీలించిన అధికారులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కారు కొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన నిర్వహించడం జరిగింది. పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దశరథ్ నాయక్ పర్యవేక్షణలో, ఈ పరిశీలనలో పాల్గొన్న వెంకట్రాములు జీహెచ్ఎం మరియు వారి సబ్జెక్టు ఉపాధ్యాయుల బృందం అన్ని విషయాలకు సంబంధించి, పదవ తరగతి విద్యార్థులు వ్రాసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల రికార్డులకు సంబంధించి ప్రాజెక్టు పనులు, పాఠ్య విషయ రాతాంశాలు,సమకాలీన అంశాలు, ప్రయోగ రికార్డులు, యూనిట్ పరీక్షల నమోదు అనే అంశాల వారీగా చాలా బాగా రాశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలన ఉపాధ్యాయులుగా రమాకాంత్, నారాయణచారి, రాధాకృష్ణ శర్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దామరగిద్ద నూతన తహశీల్దార్ : జయరాములు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలనూతన తహశీల్దా ర్‌గా జయరాములు శనివారం పదవి బాధ్యతలు తీసుకున్నారు ఇతడుగతంలో మద్దూరు తహశీల్దార్‌గా పనిచేశారు ఈసందర్భంగా తహశీల్దర్ జయరాములు మాట్లాడుతూ భూసంబందిత సమస్యల విషయంలో రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు అదేవిధంగా డిప్యూటీ తహశీల్దార్ గా గాయిత్రి బాధ్యతలు తీసుకున్నారు.

## వాసవి సేవా సమితి రాష్ట్ర సభ్యురాలిగా డాక్టర్ దివ్య



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి సేవా సమితి మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా డాక్టర్ దివ్య సుధింద్ర ను నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ప్రకటనలో తెలిపారు. సేవ గుణం కలిగిన దివ్య గత మూడేళ్లుగా పేదవారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా వైద్య సేవలు అందిస్తూ తన వృత్తిలో కూడా సేవాభావాన్ని చాటారు. గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలలో తన వంతుగా దివ్య సహాయ సహకారాలు అందించారు. మునుముందు కూడా సమాజ సేవలో ఆమె పాత్ర కొనసాగాలని సురేష్ శెట్టి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య సుధింద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తూ ముందుకు వెళ్తానని నాకు అవకాశం కల్పించిన వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏదుల ఎంపీటీసీని పరామర్శించిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఏదుల ఎంపిటిసి నరేందర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించి వైద్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట వెంకటయ్య చంద్రయ్య కృష్ణయ్య తదితరులున్నారు.

# 21 నుండి శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని కోటలో వెలిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 27 వరకు జరుగుతాయని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నిర్వాహకులు తెలిపారు. మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు 1008 శ్రీశ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల వారి ఆదేశానుసారం 21న మూలవిరాట్ కు నిత్య విశేష ఫల పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పుణ్యాహావచనము, అంకురార్పణము, దేవత ఆహ్వానం, దీక్ష వస్త్రం, కళశ, గోపూజ, ధ్వజారోహణం, ధాన్య పూజ, శేష వాహనంపై ఆలయ ప్రాకారమునందు ఊరేగింపు ఇట్టి కార్యక్రమాలకు శాశ్వత సభ్యులు మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే 22వ తేదీన పంచామృతాభిషేకం శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని అనంతరం మయూర వాహనంపై ఊరేగింపు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతి హాజరవుతారని తెలిపారు. 23న మంత్రాలయ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల వారి ఆధ్వర్యంలో విశేష ఫల పంచామృతాభిషేకం అనుగ్రహ సందేశం సాయంత్రం గరుడ వాహనంపై లింగం బావి నందు తెప్పోత్సవం ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే 24వ తేదీ పౌర్ణమి శనివారం పంచామృతాభిషేకం, వ్రతాంగ హోమం, అభిషేకం, తులాభారం, పులిహోర కోట, శ్రీశేషదాసులు, రాఘవేంద్ర భజన మండలి వారిచే హరినామ సంకీర్తనలు. చేరెల్లి వీధిలోని రాఘవేంద్ర స్వామిని మఠం నుండి కోట చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు ప్రహల్లాద రాజుల ఊరేగింపు జరుగుతుందని, రాత్రి 10 గంటలకు శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి మహారథోత్సవం కార్యక్రమానికి భజనలు చండీవాయిద్యాలు కోలాటాలు, బాణాసంచ ఉన్న కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే 25,26, 27 తేదీలలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, దేవతా విసర్జన ఇట్టి కార్యక్రమాలకు మాజీ మంత్రి డీకే అరుణ భరత సింహారెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఇట్టి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పరీక్షల సమయం విద్యార్థులను గమనిస్తూ ఉండండి



**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** ఉట్కూర్ మండలం లోని నిడు గుర్తి గ్రామం లో పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం 3వ శనివారం సందర్భంగా యం,పి,యూ, పి,యస్, నిడుగుర్తి పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం (పి,టీ,యం) నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థులచే వివిధ అంశాలు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వచ్చే నెలలో పరీక్షలు ప్రారంభం అవుతాయి కావున విద్యార్థులు గైర్హాజరు కాకుండా సక్రమంగా వచ్చేలా చూడాలని అలాగే ఇంటి దగ్గర వేరే పనులు చెప్పకుండా చదువుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎద్దైన సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ మార్కుల పరిశీలించిన ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ నందు ఎస్.ఎస్.సి.విద్యార్థులకు పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక పరిశీలన నిమిత్తం జడ్.పి.హెచ్.ఎస్‌ను సందర్శించ నైనది. విద్యార్థులకు వారానికి మూడు రోజులు ఇస్తున్న రాగి జావా ను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించి 18 మార్చి 2024 నుండి జరగనున్న ఎస్ఎస్సి పబ్లిక్‌ఎగ్జామ్స్‌కు మంచిగా సిద్ధం అయి 100% %జ్ఞుయం% కావాలని సూచించారు. ఈ 30 రోజులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని ప్రణాళిక బద్ధంగా చదవాలని, తల్లిదండ్రులు క్రమం తప్పక పిల్లలను పాఠశాలకు పంపాలని, ఇంటిదగ్గర పిల్లలకు చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం ఉండేటట్లు చూడాలి అని పేరెంట్స్‌ను కోరినారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. ప్రతాప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామానికి చెందిన శివ కుమార్ కరెంట్ షాక్‌కు గురవడంతో మృతి చెందాడు. అతనిని వెంటనే మహబూబ్నగర్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్‌లో తన మరణం అనంతరం తన నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐక్లినిక్‌కి దానం చేశారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ మరణానంతరం మరొకరికి చూపునిచ్చే అవకాశం పొందాలంటే నేత్రదానమే మంచి మార్గం అని, మనిషి చనిపోయిన 6 గంటల లోపు నేత్రదానం చేయడం వల్ల తాను చనిపోతూ కూడా మరొకరి జీవితాల్లో బ్రతికి ఉంటాడని తెలిపారు. షాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ కుటుంబ సభ్యులకు, షాపూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నేత్రదానం చేసి అంధులకు చూపు కల్పించడం చాలా అభినందనీయం అని శివ కుమార్‌ను కొనియాడారు. ప్రతి ఒక్కరు కూడా మరణానంతరం నేత్రదానం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, గ్రామ మాజీ సర్పంచ్ బాల ఆంజనేయులు గౌడ్, గణేష్ ఐ క్లీనర్ శివకుమార్, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
18 ఫిబ్రవరి 2024

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించితోటి వారికి పాఠాలు బోధించారు. కలెక్టర్ గా పి. సంగీత, డీఈవోగా కే సాయికుమార్, ఎమ్మార్వో గా లావణ్య, ఎంఈఓ జి శ్రీనివాస్, హెచ్ఎం దీపక్, భార్గవి, వారితో పాటు 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, ఉపాధ్యాయులు కే సునీత, రవికుమార్, శ్యాంప్రసాద్, అతిక్ ఫాతిమా, పి.సునిత, సోమనాథ్, రాంచంద్రయ్య, అంజన్నమ్మ, స్వామి, రమా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామీణప్రాంతాల బస్ షెడ్యూల్డ్‌లు మార్పు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మేడారం జాతర సందర్భంగా తేదీ 18.2.2024 ఆదివారం నుండి తేదీ 26.2.2024 సోమవారం వరకు అనగా వారం రోజులు నాగర్ కర్నూల్ డిపో నుండి మేడారం జాతరకు బస్సులు పోవుచున్న సందర్భంగా ఆయా గ్రామాలకు నడుపుతున్నటువంటి స్కూల్ బస్సులు మరియు వివిధ రూట్లలో తిరిగే బస్సులు తక్కువగా ఉంటాయి. విద్యార్థిని విద్యార్థులకు బడి బస్సులు ఉండవని నాగర్‌కర్నూల్ డిపోమేనేజర్ దేవరాజు ప్రకటనలో తెలిపారు ప్రయాణికులు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. కావున ఇట్టి విషయాన్ని ప్రయాణికులు గమనించి మరియు విద్యార్థిని విద్యార్థుల కూడా గమనించి సహకరించగలరని మనవి చేయుచున్నాను.

## స్వయం సహాయక సంఘాల సభ్యులను డబ్బులు వసూలు చెస్తే ఫిర్యాదు చేయండి : ఏపీఎం శ్రీహరి

**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్:** మండలంలో మహిళా సమాఖ్య పరిధిలో గల 27గ్రామ సంఘాలలో గల స్వయం సహాయక సంఘాల వున్నాయి. సభ్యులను ఎవరైన డబ్బులు వసూలు చేస్తే మండల మహిళా సమాఖ్యలో ఫిర్యాదు చేయలని ఏపీఎం శ్రీహరి అన్నారు. ఎవరైన బలవంతంగా స్వయం సహాయక సంఘ పుస్తకాలు వ్రాసినందుకు ఆ గ్రామ సంఘా సంఘానికి తీర్మాణ ప్రకారం నెలకు రూ. 50 చూడి 100 మద్యలో తీసుకొనవలెను స్వయం సహాయక సంఘ సభ్యుల నుండి యాప్ లో వారి సమాచారం చేయడానికి ఎటువంటి రుసుం చెల్లించ నక్కర్లేదు. గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) డబ్ల్యూ సిసి వివో ఏలు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో మహిళలను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేయాలి.

## ఇంటర్ బోర్డు కమిషనర్ ని కలిసిన రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్న1654 మంది గెస్ట్ లెక్చరర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని, డిస్టర్బ్ అయిన గెస్ట్ లెక్చరర్స్ ని విధుల్లోకి తీసుకోవాలని, పీరియాడ్స్ విధానాన్ని రద్దుచేసి 12 నెలల కన్సలిడేట్ జీతం అందించాలని రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా, సదానందం గౌడు పేర్కొన్నారు. వినతిపత్రాన్ని కమిషనర్ శృతి ఓజాకి అందజేశారు. కమిషనర్ మీ సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ,గోపాల్, కీర్తి ,ఉపేంద్ర చారి ,వేణు యాదవ్ ,మహిపాల్ నాయక్, బిలాల్ తదితరులు ఉన్నారు.

## సతీష్ నాయర్ గురు స్వామి మృతి పట్ల మండల అయ్యప్ప సేవా సమితి వారు దిగ్భ్రాంతి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** సతీష్ నాయర్ గురు స్వామి స్వర్గస్తులైనారని మండల అయ్యప్ప సేవా సమితి నాయకులు అభిమానులు భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ఆత్మ శాంతి కలగాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు.

## సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని కలిసిన మండలల ఎస్.ఐ.లు




**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న ఎన్ లింగయ్యనీ జిల్లా పోలీసు అధికారులు డీఎస్పీ కార్యాలయంలో పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట సర్కిల్ అధికారులు సిఐ భగవంత్ రెడ్డి, %వా×%లు వెంకటేశ్వర్లు, వసంత, కృష్ణదేవ్, మరికల్ సర్కిల్ అధికారులు సిఐ రాజేందర్ రెడ్డి, %వా×% లు మురళి, రమేష్, కుర్మయ్య, మక్తల్ సర్కిల్ సిఐ. చంద్ర శేఖర్, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, మల్లేష్, గోకరి మొదలగు కలిసారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కారువంగ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారము 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తమ విధులను చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా డీఈవోగా జి టోనీ మోహన్ ఎంఈఓగాటి అఖిల్ హెచ్‌ఎంగా జి చంద్ర లు వివిధ బాధ్యతలు నిర్వహించారు చక్కటి బోధన చేసిన వారికి బహుమతులు ఇవ్వనైనది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌకుంట్లలో సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో డిఇఓ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌకుంట్ల లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు మండల పరిధిలోని కౌకుంట్ల, పేరూర్, అప్పంపల్లి, ముచ్చింతల, పాఠశాలల నుండి ఎనిమిదో తరగతి నుండి ఒకరు, తొమ్మిదో తరగతి నుండి ఒకరు ,చొప్పున మొత్తం 12 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. వీరిలో జిల్లా స్థాయికి అజయ్ జడ్పీహెచ్ఎస్ ముచ్చింతల, భవ్య శ్రీ జెడ్పిహెచ్ఎస్ కౌకుంట్ల, సింధు జెడ్‌పిహెచ్ఎస్ అప్పంపల్లి, ఎంపిక చేయడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహరాజ్ తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుమన్ మహారాజ్, సునీత, పిశ్రీనివాసులు, వైశ్రీనివాసులు బహుమతులు అందజేశారు.

## పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



**గండీడ్ మేజర్‌న్యూస్:** హైకోర్టు ఉత్తర్వులతో తాత్కాలిక చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాల్సిందిగా లక్ష్మీనారాయణను కోర్టు ఆదేశించడంతో గురువారం ఉమ్మడి గండీడ్ మండలం పీఏసీఎస్ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చైర్మన్ లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,మాజీ సర్పంచులు రఘు యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, రవి నాయక్, నాయకులు చెన్నారెడ్డి, కాశీనాథ్ రెడ్డి, శ్రీహరి, రాజు, రామచంద్రయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో శనివారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్‌సెల్ న్యాయాధికారులు లక్ష్మీపతి నాగేశ్వరి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ తరపున ఏఇఓ గోపాల్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు కల్తీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్త వహించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శ్రీధర్ స్పెషల్ ఆఫీసర్ రాంచందర్ , ఏఇఓ గోపాల్ ఏ ఎస్ఐ ఆరున్ గ్రామ సర్పంచ్ పెంటప్ప ఉప సర్పంచ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలం లోని పెద్ద జట్రం పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం చేశారు. కలెక్టర్ గా నందిని,అడిషనల్ కలెక్టర్ గా సుల్తానా,%ణజూ% రాకేష్,%వీజూ% ముబషీర్,%ఎవీ% గా %దీ%. నందిని, ప్రధానోపాధ్యాయులు ధనుంజయ, ఉపాధ్యాయ బృందం సాయులు, నర్సింహ రెడ్డి, వెంకటేష్, రమేష్, రవి, మునీర్ పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కున్సీమండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా శనివారం గ్రామ మాజీ సర్పంచ్ సోమ శేఖర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ నల్లే నర్సప్ప అధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మార్గం చూపుతూ మెరుగైన విద్యను బోధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని అన్నారు. కావున వారిని సన్మానించి గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మణెమ్మ బాలరాజు, సిద్ధలింగారెడ్డి, మహదేవప్ప, పూజారి బీరప్ప, శ్రీనివాసులు, సుగప్ప, జనార్ధన్ గౌడ్, వినోద్ కుమార్, శరణగౌడ, సుగురెడ్డి గౌడ్, హనుమంతు, కుర్వ రాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** బిసి సంక్షేమ బాలికల వసతి గృహం నారాయణ్ పేట నందు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం జరిగింది ఇట్టి కార్యక్రమములో జిల్లా బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి ముఖ్య అతిథిగా పాల్గొని పరీక్షలు సమీపిస్తున్నందున కాలాన్ని వృదా చేయకుండా ఆరోగ్యంగా ఉంటూ మాంచిగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి అమ్మ నాన్న లకు హాస్టల్ వార్డెన్ కి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు అనంతరము10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడానికి మెళుకువలు వివరించారు అనంతరము విద్యార్థినులతో సంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు ఇట్టి కార్యక్రమములో వార్డెన్ రేణుక, మసూద్,మంజుల సిబ్బంది పాల్గొన్నారు.

## చురుకుగా జిల్లా గ్రంథాలయ సంస్థ భవన నిర్మాణ పనులు



**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలో ఒక కోటి నిధులతో నిర్మించే జిల్లా గ్రంథాలయ సంస్థ భవన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి.గతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఉన్న జంబురామన్ గౌడ్ నవంబర్ 9న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిపనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం బేస్మెంట్ లెవల్ పూర్తయి ఆర్ సిసి స్లాబ్ వేయడానికి సిద్ధంగా ఉంది అన్నారు. మరో 6 నెలలలో భవన నిర్మాణం పూర్తి అవుతుంది అనీ లైబ్రేరియన్ రామాంజనేయులు శనివారం తెలిపారు. ప్రస్తుతం కేఎల్ఐ క్యాంపు లో ఉన్న గ్రంథాలయంలో స్థల ప్రభావం వల్ల పుస్తకాలు ఉంచడానికి స్థలం సరి పోవడం లేదని తెలిపారు.గ్రంథాలయంలో గ్రూప్-1,2,3,4 పుస్తకాల స్టడీ మెటీరియల్ ఐఏఎస్ ఐపీఎస్ తదితర పోటీ పరీక్షల నిమిత్తం విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. కొత్త భవనం ప్రారంభమైతే ఎంతో సౌకర్యంగా ఉంటుందని పాఠకులకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని తనగల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలు నేడు స్వయంపరిపాలన దినోత్సవంతో జిల్లా డీఈఓగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయలుగా, ఉపాధ్యారాయులుగా, వ్యవహరించారు. డీఈఓ: ఎమ్ అరవింద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు :బి విష్ణు వర్ధన్ సోషల్ టీచర్: కె.మణికుమారి హిందీ టీచర్: తారాచంద్రిక, బైలాజికల్ సైన్స్ టీచర్ :బి మీనాక్షి, గణితశాస్త్ర టీచర్:కె అనిత, తెలుగు టీచర్:సురేఖ, అటెండర్: నరసింహులు, స్వయం పరిపాలన లో బాధ్యతలు తీసుకున్న బాధ్యతలను సక్రమంగా నిర్వహించినందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు గోపాల్ వారిని గుర్తించి ఉపాధ్యాయులు మరియు హెడ్మాస్టర్ కలిసి వాళ్లకి బహుమతులు ఇచ్చారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వెంకటాపుర్ గ్రామంలో వృద్దులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధ్భంగా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మాట్లాడుతు.. నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా. సుధాకర్ లాల్ గారి ఆదేశాల మేరకు సెక్రెటరీ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంచార వైద్య శిబిరంలో 64 మంది వృద్దులకు రక్త పరీక్షలు, బి.పి. పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబర్ కృష్ణ రావు, వైద్య అధికారులు కేశవులు, వనజ, స్వప్న ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేత శాంతి కుమార్‌కి ఎంపీ సీటు ఇవ్వాలి

### - బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్ డిమాండ్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీలో గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తూ రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్న బీసీ నేత శాంతి కుమార్ కి మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటు కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈరోజు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి అంటూ ప్రకటించిన భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు బీసీలకు కేటాయించి ఎలక్షన్లో ముందుకు వెళ్లడం జరిగిందన్నారు అదే కోణంలో భారతీయ జనతా పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక ఎంపీ సీట్లు బీసీలకు కేటాయించాలని అలాగే మహబూబ్ నగర్ పార్లమెంటరీ పరిధిలో అత్యధికంగా బీసీలు 60 నుంచి 65 శాతం ఉన్నందున బీసీకి ఎంపీ సీటు కేటాయిస్తే గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజ్ తీసుకుంటుంది అన్నారు. బిజెపిలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డీకే అరుణ, జితేందర్ రెడ్డిలు పోటీ పడటం విడ్డూరంగా ఉందన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన డీకే అరుణ మళ్లీ ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వాలని కోరడం వారి అధికార దాహానికి నిదర్శనమన్నారు రెండుసార్లు ఎంపీగా పనిచేసిన జితేందర్ రెడ్డి ఈసారి పోటీల్లో మళ్లీ నేను ఉన్నాను అంటూ రావడం బీసీ సమాజం మొత్తం వ్యతిరేకిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, ముదిరాజ్ సంఘం నాయకులు ఆశన్న ముదిరాజ్, సగర సంగం నాయకులు శ్రీనివాస్, బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి జే వి రావు, వాల్మీకి సంఘం నాయకులు నీలప్ప, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు కేశవ్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన తీర్మానం బీసీ వర్గాలకు వరం

### - బీసీల సంక్షేమానికి ముందడుగు - బీసీ ఐక్యవేదిక నాయకులు హర్షం



**లింగాల, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలందరి వాస్తవ స్థితిగతులు వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక ఆర్థిక కుల గణన చేపట్టడానికి శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం బిసి వర్గాలకు వరం వంటిదని బీసీ ఐక్యవేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజల్ యాదవ్, కొండమోని సత్యం ముదిరాజ్, రాజేష్ లు అన్నారు. శనివారం లింగాలలో బీసీ కుల గణన సాధన విజయోత్సవాలలో భాగంగా బీసీల ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కులగనల తీర్మానం ఆమోదించడం చిరస్మరణీయమని, బీసీల సంక్షేమానికి ముందడుగు వేయడమేనని హర్షం వ్యక్తం చేశారు. బిసి కులగణన తీర్మానం చేయడంతో బిసి లలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. జనాభా థమాషా ప్రకారం బీసీలకు వాటా కల్పించాలని దశాబ్దాలుగా బీసీ వర్గాలు చేస్తున్న డిమాండ్ల మేరకు ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటూ బీసీ,ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కుల గణన సర్వే చేపట్టడం బీసీలు రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంత జనాభాకు అంతా వాటా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్లడం బీసీల సంక్షేమానికి ముందడుగు వేయడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక నాయకులు చెన్న శ్రీను, హరితేజ గౌడ్, నవీన్, దేవయ్య, యాదయ్య, బుడ్డయ్య, బాలస్వామి ,లింగస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీటీవోగా బాధ్యతలు చేపట్టిన మానస

### - లారీ అసోసియేషన్ ఘన సన్మానం




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ట్రాన్స్‌ఫోర్టు అధికారిగా పని చేసిన అవినాష్ నాయక్ , పెబ్బేరు ఎంవీఐ సతీష్ లను ఇటీవల ప్రభుత్వం బదిలీ చేసింది. ఇది వరకు డీటీవోగా పని చేసిన అవినాష్ నాయక్ హైదరాబాద్ నార్త్ జోన్ తిరుమలగిరి ఎంవీఐ గా బదిలీ కాగా , పెబ్బేరు ఎంవీఐ సతీష్ నల్గొండ చెక్ పోస్టు కు బదిలీ అయ్యారు. హైదరాబాద్ నుండి బదిలీపై వచ్చిన మానస వనపర్తి డీటీవోగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న అవినాష్ నాయక్, సతీష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన మానస లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు చిన్న భీమయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి అక్బర్, సంఘం సభ్యులు, నాయకులు అను శివ, శ్రీరాములు, సజ్జు, సురేష్, వెంకటయ్య, నాగయ్య, మల్‌రెడ్డి, సలీమ్, షాలి, తదితరులు ఉన్నారు.

# రాజీ పడదగిన కేసులను గుర్తించాలి

### - మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.సంధ్యారాణి





**పాలమూరు మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ల వారిగా రాజీ పడదగిన కేసులను గుర్తించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.సంధ్యారాణి సూచించారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, ప్రిన్సిపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వచ్చే నెల మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో రాజీ పడదగిన కేసులు అన్నింటిని రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ పిట్టి కేసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ట్రాఫిక్ చాలన్ కేసులు పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ వారిగా కేసుల వివరాలను గుర్తించి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ మొత్తంలో కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎక్సైజ్ కోర్టు జడ్జి వడ్డే హరికుమార్, పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో కేసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి  ఒకరికొకరు కేక్ ను తినిపించుకుని కేసిఆర్ జన్మదిన వేడుకలు  జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల అధ్యక్షులు విజయప్ప గౌడ, ప్రధాన కార్యదర్శి మోనేష్, బిఅర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, మహదేవ్, అశోక్,బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కూతురి పెళ్లికి ఆర్థిక సహాయం



**అయిజ రూరల్ న్యూస్:** చిన్న తాంద్రపాడు గ్రామంలో ఆసక్తికరసంఘటన జరిగినది. చిన్ననాటి పాఠశాల మిత్రుడు రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన తెలుగు రాముడు జిల్లా పరిషత్ పాఠశాల చిన్న తరపు గ్రామంలో తన పాఠశాల విద్యాభ్యాసం 2005 బ్యాచ్ వారిలో చదివాడు. అయితే కొన్ని సంవత్సరాల క్రిందట అనారోగ్యంతో మరణించాడు. ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఒంటరిగా భార్య కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చింది. పెళ్లీడుకు వచ్చిన పిల్లలకు పెళ్లిళ్లు చేయడానికి చాలా కష్టపడుతూ ఉన్న స్నేహితుని భార్యను కుటుంబాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యి స్నేహితులంద రూ ఒక ఆలోచనకు వచ్చారు డబ్బులు అంతా పోగు చేసి వారి పేరు మీద రొటేషన్ చేస్తూ శనివారం పెళ్లి సమయానికి 50000 వేల రూపాయలు పోగు చేసి మిత్రుడి కూతురు పెళ్లిని ఘనంగా జరిపారు. మిగతా ఇద్దరు అమ్మాయిలకు కూడా మేమే పెళ్లిళ్లు చేస్తామని వారి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇస్తూ ఆ కుటుంబంలో ఆత్మస్థైర్యం నింపారు.

## ప్రమోషన్‌లతో కూడిన బదిలీలు నిర్వహించాలి



**ఐజ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గద్వాల జిల్లా స్థాయి విస్తృత సమావేశం కోసం అయిజ మండల కేంద్రములో జిల్లా అధ్యక్షులు తిప్పన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న మాట్లాడుతూ తేదీ : 25.02.2024 ఆదివారం రోజున జరగబోయే జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి అధికసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యల పట్ల నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. 317జిఓతో స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగు న్యాయం చేస్తూ వారిని తిరిగి వారి స్థానిక జిల్లాలకు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని, ప్రమోషన్ లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలి అని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, హన్మంత్ రెడ్డి, చంద్రకాంత్, తిలక్, బీసన్న, రాజోలి మండల బాధ్యులు మాదన్న, ఐజ మండల అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు సయ్యద్, అలంపూర్ మండల అధ్యక్షులు రాముడు మరియు ఉపాధ్యాయులు ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ముందు కెసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కస్తూర్బా పాఠశాలలో రోగులకు విద్యార్థినిలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజలు రెండు నెలల్లోనే అధికార కాంగ్రెస్ పై అగ్రహంతో ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యల బారిన పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు, పార్లమెంటు ఎన్నికల్లో  తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య నాయుడు, ఎంపీటీసీ సుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు హలీం, మాజీ సర్పంచులు సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, నాగేష్ నాయుడు, చంద్రు నాయక్, మేస్త్రి రాములు, నర్సింహా, నాయకులు రామచందర్ రావు, భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి,  ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, తిరుపతి యాదవ్, ప్యాట బాలరాజు,నరేష్ పాల్గొన్నారు.

## ఏఐపియస్ఎన్ నాయకులు ప్రొ.ముంద్రా ఆదినారాయణ (73)కి జోహార్లు

### -వి. కృష్ణ మోహన్ కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీ.సీ.జీ.జీ.ఓ.ఓ), నేషనల్ చైర్మన్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ప్రశ్న ఎంత చిన్నదైనా, జటిలమైనా, అది రసాయన చర్య వేగమా, క్వాంటం సిద్ధాంతమా లేక మూఢ నమ్మకాల గుట్టు విప్పే ప్రకృతి రహస్యమైనా ఆయన సమాధానం'వెరీ సింపుల్' అనే మాట ఆయన నోటి నుండి వచ్చేది. ఆ మాటే వినే వారిలో కొండంత విశ్వాసాన్ని నింపేది. జవాబు ఎంత సింపుల్‌గా ఇస్తారో అంతకంటే సింపుల్‌గా ఉండే మనిషి వారే ప్రొఫెసర్ ఆదినారాయణ. మూడు దశాబ్దాలకు పైగా క్లిష్టతరం అనుకునే రసాయన శాస్త్రాన్ని యూనివర్సిటీలో బోధించిన ప్రొఫెసర్ అంటే నమ్మలేం. తానొక ప్రొఫెసర్‌నన్న స్పృహగాని, అత్యంత ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ జర్మనీలో ఏండ్ల పాటు పరిశోధనలు చేశానన్న గర్వంగాని, డిఎన్ఏ రిపేరు వంటి ఆధునిక విషయాలను శోధిస్తున్నానన్న దర్పంగాని ఏ కోశానా కనిపించేవి కావు. నిన్న మొన్ననే నల్లగొండ జిల్లా నల్లబండగూడెం నుండి వచ్చిన రైతు బిడ్డలా నలుగురితో కలిసిపోతారు. దశాబ్దాలుగా తెలుగులో రసాయనశాస్త్ర పాఠ్య గ్రంథాల రచయిత, సంపాదకులుగాను, ప్రయోగాలు చేస్తూ పిల్లలకు సైన్సును బోధించాలనే ఆలోచనల కనుగుణంగా కొత్త పుస్తకాలు తేవటంలో ప్రొ.ఆది నారాయణ చేసిన కృషికి నేడు రెండు తెలుగు రాష్ట్రాల సైన్సు పుస్తకాలే సాక్ష్యం. ఎన్ని కొత్త పద్ధతులు, పుస్తకాలు ప్రవేశ పెట్టినా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోతే ఫలితం శూన్యమని నమ్మిన వారు ఆది నారాయణ సార్. అందుకోసం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తరగతి గది బోధనకు తోడ్పడే ప్రయోగ దీపికలను తెచ్చిన వారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి వారం రోజుల శిక్షణా కార్యక్రమాలు దాదాపు వంద వరకు నిర్వహించడంలో కీలకపాత్ర ఆయనది. రంప చోడవరం నుండి ఇచ్చోడ వరకు ఆదివాసీ ఆశ్రమ పాఠశాల పిల్లలకు బాలోత్సవాలు నిర్వహించి, వారిలో వైజ్ఞానిక స్పృహను నింపిన నిజమైన ప్రజా సైన్సు ఉద్యమకారుడు. పిల్లలు ఎక్కడున్నా, ఎక్కడకు రమ్మన్నా ఆనందంగా అడుగులు వేసిన పసిమనస్కులు ఆయన. జీవితంలో ఎన్ని కష్టాలొచ్చినా నిబ్బరంగా ఎదుర్కొని ముందుకు నడిచిన ధీశాలి. నమ్మిన దానికోసం, నిక్కచ్చిగా, నిజాయితీగా, నిబద్ధతతో ముందుకు సాగటం ఆయన నైజం. సైన్సు ఉద్యమంలో తనతో నడిచిన మిత్రులపై, శిష్యులపై చెరగని ముద్ర వేసిన ఆయనే మన ప్రొ. ఆది నారాయణ. ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు హాజరైన విశాఖ, విజయనగరం, మిత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాన్నొకదాన్ని ఇక్కడ గుర్తు చేయకుండా ఉండలేము. 'ఎప్పుడో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆయన శిష్యులు గుర్రం బగ్గీలో స్వయంగా లాగుతూ స్టేషన్‌కు తీసుకు పోయారని విన్నాం. ఈ రోజు అంతటి గురువును కళ్లారా చూశాం' అని చెప్పటం మా చెవుల్లో మారుమోగుతూనే ఉంది. బోర్డుమీద రాసేందుకు కుడి చేయి లేవకుంటే రెండో చేత్తో పట్టి లేపి పాఠం చెప్పిన గొప్ప గురువు. చెకుముకి అంటే ఆయనకు ప్రాణం. ఆయన ప్రయోగాలతో 'క్విజ్'కు వన్నె తెచ్చారు. అదే చెకుముకి సంబరాలు, భువనగిరి వేదిక, రోజంతా పిల్లలతో చిరునవ్వులు చిందించిన ప్రొ. ఆదినారాయణ, ఇక సెలవంటూ నిష్క్రమించారు. తాను ప్రేమించిన పనిలో పాల్గొంటూ తనువు చాలించిన ప్రొ.ఆది నారాయణ ధన్యజీవి.

## రోడ్డుపై అడ్డంగా దిడ్డంగా వ్యాపారం చేస్తున్న చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీలో ప్రధాన రహదారి అయిన కొత్త బస్టాండ్‌లో చిరువ్యాపారుల బండ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు గతంలో మున్సిపల్ కమిషనర్ చైర్మన్ ప్రధాన రహదారి గుండా పర్యటించి మీ వ్యాపారం దాటి రోడ్డు పైన ఎటువంటి దుకాణాలు పెట్టిన మేము గట్టి చర్యలు తీసుకుంటామని పత్రిక ప్రకటన చేశారు కానీ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనలో చెప్పినట్లు అమలు కాలేదు ఏర్పాటు చేసుకున్నారు ఇలా మున్సిపల్ లిమిట్స్ దాటి వ్యాపారాలు ఏర్పాటు చేయడం వలన వ్యాపారు లాభపడుతున్నారు కానీ దుకాణాల ముందు వాహనాలు ఆపడానికి స్థలం కూడా ఉండడం లేదు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చాలా సార్లు యాక్సిడెంట్లు కూడా అయ్యాయి కానీ పట్టించుకునే నాధుడు లేదు దయచేసి రోడ్డుపైన ఉన్న దుకాణాలు తొలగించి ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేయగలరని మున్సిపాలిటీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# బీసీ కులగణన కాంగ్రెస్ తోనే సాధ్యం



**మక్తల్ మేజర్ న్యూస్:** బీసీ కులగణన కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం, ఇందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లకు మఖ్తల్ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేశ్ కుమార్, సీనియర్ నేత కోళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో నేతలు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా కులగణనకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదించామని, అతి త్వరలో కులగణన సర్వేకు విధి విధానాలు ఖరారు చేసి, త్వరలోనే పూర్తి చేసి వివరాలు ప్రజలకు వెల్లడిస్తామని అన్నారు. రాష్ట్రంలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, కులగణన సర్వేతో బీసీల వాటా నిర్ణయించి, వారికి తగినవిధంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి అభిమతమని అన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసినా, వివరాలు బయటకు చెప్పలేదని అన్నారు. బీహార్, కర్నాటక రాష్ట్రాల్లో  మాత్రమే కులగణన సర్వే చేశారని, అయితే అక్కడ సమయం ఎక్కువ తీసుకున్నారని, తెలంగాణలో త్వరగా సర్వే పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మైనారిటీలకు సరైన న్యాయం దక్కుతుందని మైనార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నేతలు బి.నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్, కట్టా సురేశ్ గుప్తా, ఎంపీటీసీ రామలింగం, గోలపల్లి నారాయణ, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, మందుల నరేందర్, కున్ని నాగేందర్, శ్రీనివాస్, శంషుద్దీన్, అబ్దుల్ రెహమాన్,శాలం బిన్ ఉమర్, రహీం పటేల్, నగేశ్ , వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బి.నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల భీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలియజేశారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఖాజామైనుద్దీన్, షమీం, మాజీ సర్పంచ్ టీ.రాము, నారాయణ గౌడ్, లక్కీ లక్ష్మణ్ గౌడ్, నాగేష్, శ్యాంసుందర్ జీ, సతీష్, నాజీం, శ్రీను, కురుమయ్య, మొగులయ్య, పులి నరసింహులు, అమానాత్ ఖాన్ పాల్గొన్నారు.


























**ధరూర్ మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలోనీ ధరూర్ మండల పార్టీ కార్యాలయం లో ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డి.ఆర్.విజయ్ కుమార్ అధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి నాయకులు కేక్ తినిపించుకునీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు వెంకటేష్ నాయుడు, అబ్రహం, విజయ్ సింహ రెడ్డి, గోపి, దర్శెల్లి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్, రాములు, ధౌలన్న బిఆర్ఎస్ నాయకులు, యువ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

***బి.అర్.యస్.పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ బాపు కెసిఆర్ జన్మదిన వేడుకలు***

**నారాయణపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ స్వప్నికుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను నారాయణ పేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చెసి జిల్లా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి "బాపు కెసిఆర్" 70వ సంవత్సర జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణపేట పట్టణ, మండల పదాది కారులు, సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, యువ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండలంలో టిఆర్ఎస్ నాయకులు శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ రైతుబంధు మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్ కోఆప్షన్ సభ్యుడు మతిన్ టిఆర్ఎస్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి బాలరాజు నాగరాజు నాగరాజు ఎద్దుల గోపాల్ రాజేష్ గౌడ్ వడ్డే గోపాల్ మన్యం నాయక్ తదితరులున్నారు.

**అయిజ మేజర్ న్యూస్ :** శనివారం రోజు అల్లంపూర్ నియోజకవర్గం ఐజ ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి మరియు మాజీ ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా అయిజ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్డును రోగులకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంచిన జోగులంబ గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య. ఈ సందర్భంగా కుర్వ పల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంను సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరం గ్రామం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ, ఉప్పల మాజీ సర్పంచ్ లక్ష్మన్న, యాపదిన్నె రంగన్న, మెడికల్ ఆఫీసర్ మానస, చిన్న లక్ష్మన్న, చిన్న రాజు ఉన్నారు.

***ఘనంగా కెసిఆర్ జన్మదినం : ఎంపీపీ విజయ్ కుమార్***

**ధరూర్ మేజర్న్యూస్:** గట్టు మండలపరిధిలోని రాయపురం గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు పలకలు ఎగ్జామినేషన్ కిట్ అందించిన ఎంపీపీ గట్టు మండలం రాయపురం గ్రామంలో వాల్మీకి గుడి దగ్గర కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ తో పాటు మాజీ సర్పంచ్ ప్రవీణ్ ,ఎంపీటీసీ రంగస్వామి ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు ,అంగడి బసవరాజ్ ,ఉపసర్పంచ్ జనార్దన్, మాజీ ఎంపిటిసి జి మహాదేవ్, పాగుటప్ప ,కావలి సిద్ధూ ,పెద్ద వెంకటేష్ , గౌళ విరేష్ వెంకటేష్ ,మారెన్న జమ్మన్న, పాఠశాల హెడ్మాస్టర్ అశ్విని గ్రామస్తులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు కేక్ కట్ చేసి జై తెలంగాణ జై కేసీఆర్ అని నినాదాలతో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాండ్ల శ్రీకాంత్, తుమ్మల శేఖర్ రెడ్డి, షేక్ అబ్దుల్ జాంగిర్ ,కేబీఆర్ గౌడ్, రాజోలి రామకృష్ణ, కుర్వ రవి, శివకుమార్, బాబూజాని, షబ్బీర్ అలీ, వెంకటన్న, మహేష్, రవికుమార్, మంగళి రాములు, నీలి ఆంజనేయులు, గోవిందమ్మ, కృష్ణారెడ్డి, ఇంతియాజ్, గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్పేట మేజర్న్యూస్:** నవాబ్పేట మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఆమరణ దీక్షకు పూనుకొని చావు అంచులకు పోయి డిల్లీలో కొట్లాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును సాధించిన ఘనత కేసీఆర్దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సారథి మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో కేకును కట్ చేశారు అనంతరం పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో కెసిఆర్ జీవితాంతం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి. నరసింహ గౌడ్, కె. రాజేష్ గౌడ్,మక్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,ఎల్లారెడ్డి,మహిపాల్, రాజుల ఆశిరెడ్డి,మ్మాజీ సర్పంచ్ కురువ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్ మొగులప్ప, మక్తల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు బండారి ఆనందు, అశోక్ కుమార్ గౌడ్, సోమభూపాల్, భూత్పూర్ రాఘవేందర్ రెడ్డి, టేకులపల్లి శ్రావణ్, జయనంద్,వన్నెకారిరాజు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట, మేజర్న్యూస్:** మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం ఉద్యమ నాయకులకు తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినం కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ గారితోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర పథాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని పట్టణాలు అభివృద్ధి సాదించాయని అన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రభుత్వం ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి హాయ్ సెండ్ పీపీ శ్రీనివాస్ కాప్షన్ అబ్దుల్ రజాక్ నాయకులు వేణుగోపాల్ గౌడ్ గొర్ల వెంకటస్వామి స్వామి కొత్త వెంకటేష్ హుసేని కాళ్ళ రాజు దానం జగన్ రాజ్నాగరాజు గౌడ్ శేఖర్ బేక్కెరి శివ తదితరులు వున్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు అంగరంగ వైభవంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో 14 ఏళ్ల తెలంగాణ సుదీర్ఘ పోరాటంలో చావు అంచుల దాకా పోయి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక తెలంగాణను సాధించిన అపర భగీరథుడు మన తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరుడి జన్మదినోత్సవాన్ని నర్వ మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ పుట్టినరోజు శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కేకు కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు ఆనందోత్సాహాలతో తినిపించుకొని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోమాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బాలింతలకు, గర్భిణీలకు, రోగులకుపండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మేము ఎల్లప్పుడూ కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తామని ప్రజల ఆకాంక్షల మేరకే అధినాయకత్వం బాటలో తూచా తప్పకుండా నడుచుకుంటామని ముఖ్య నాయకులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని కెసిఆర్ బర్డేను ఘనంగా నిర్వహించుకున్నారు.

# 10. ఇంటర్నల్ మార్కులు పరిశీలన



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని చిన్న చింతకుంట జడ్.పి.హెచ్.ఎస్.కేజీబీవీ విక్టరీ హై స్కూల్ మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలకు సంబంధించి శనివారం జిహెచ్ఎం మురళీకృష్ణ ఉపాధ్యాయులు. ఎస్ సుధాకర్ రెడ్డి. లక్ష్మీకాంత్. శ్రీనివాసులు. హేమలత. విజయ్ కుమార్. బాలస్వామి పదవ తరగతి ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు.

# సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ





**వనపర్తి విద్య విభాగం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వము 2022 -23 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్లో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ పోటీలలో వనపర్తి జిల్లా నుంచి 52 ప్రాజెక్టులు వివిధ పాఠశాలల నుండి అప్లోడ్ చేశారు. ఈ ప్రదర్శన పోటీలు ఆన్లైన్లో నిర్వహించినందు వల్ల జడ్జిమెంట్ కూడా ఆన్లైన్లోనే నిర్వహించారు. ఆన్లైన్లో నిర్వహించిన జడ్జిమెంట్ నందు 52 ప్రాజెక్టులకు గాను 1:10 ప్రకారము సెలెక్ట్ చేయగా అందులో మమత జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తకోట,నిఖిల్ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ తిప్పడంపల్లి, రాఘవ జడ్పిహెచ్ఎస్ జూరాల,స్ప్రెసీ బెస్ట్ గ్రామర్ హై స్కూల్ కొత్తకోట, గీత జడ్పిహెచ్ఎస్ నాగపూర్ విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాసులు, ఏఎంఓ మహానంది, సీఎంఓ యుగంధర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శేఖర్, జిసిడిఓ శుభలక్ష్మి, ఏఎస్ఓ తిరుపతి, చంద్రశేఖర్, గణేష్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రదర్శనలో కూడా మంచి ప్రదర్శన కనపరిచి జిల్లాకు పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

# సీఈఓను కలిసిన తెలంగాణ పీఆర్‌టీయూ జిల్లా శాఖ



**పాలమూరు మేజర్‌న్యూస్ :** పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో అసంఘము జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి జడ్పీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర సీఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్రరావును శనివారం కలిసి నూతనంగా అభినందన పూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన భేటీలో హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబందించిన చాలా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయ ఖాతా వివరాలు అప్డేట్ లేవని, 560 మంది ఉపాధ్యాయుల వర్కింగ్ ప్లేస్ కు సంబంధించిన వివరాలు లేవన్నారు 2021 నుండి జీపీఎఫ్ స్లిప్స్ ఆన్-లైన్‌లో అప్డేట్ చేయనందున ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతా వివరాలు, వడ్డీ వివరాలు చెక్ చేసుకోలేకపోతున్నారని వివరించారు. సీఈఓ స్పందిస్తూ మార్చి 31 లోగా అన్ని వివరాలు ఆన్ లైన్ లో చేయిస్తా అని హామీ ఇచ్చారు. జీపీఎఫ్ చందాకు ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీ బకాయిలు 2003 నుండి రావడం లేదని తెలుపగా సీఈవో వెంటనే ఫోన్ ద్వారా తెలుసుకొని సుమారు 20 కోట్లు జిల్లాకు ప్రభుత్వం ద్వారా రావాల్సి ఉన్నదనీ,వెంటనే ప్రభుత్వానికి ఫైల్ పెడతామని తెలిపారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుట, ఓటరు అవగాహన, పోలింగ్ స్టేషన్‌ల పేర్ల మార్పు వంటి అంశాల పై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తుది ఓటరు జాబిత వచ్చినప్పటికీని డబుల్ ఓటర్, మరణించిన వారి పేర్లు తొలగించటం వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు లేదా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు. రిపేర్ లో ఉన్న ఇవియంలు ఈసిఐ.యల్ కు తరలింపు : రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిపేరులో ఉన్న 28 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 12 వివి ప్యాట్ లను ప్రత్యేక వాహనంలో పోలీస్ భద్రత మధ్య హైదరాబాద్ లోని ఈసిఐఎల్ కంపెనీకి పంపించారు. ఇటీవల జరిగిన మొదటి స్థాయి ఈవియం ల పరిశీలనలో వీటికి మరమ్మతు అవసరం ఉన్నట్లు గమనించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్ డి ఓ పద్మావతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్. నుండి సయ్యద్ జమీల్ , ఎం. ఐ ఎం నుండి రహీమ్, టి.డి.పి నుండి కే. శంకర్, బి.జె.పి నుండి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వేణాచారి, బి.ఎస్.పి నుండి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఐ కాలువల పరిశీలన అదనపు ఆయకట్టుకు ప్రత్యేక కృషి : జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి





**వంగూరు మేజర్‌న్యూస్:** కేఎల్ఐ కాలువల కింద సాగునీటి కోసం అదనపు ఆయకట్టుకు కృషి చేయనున్నట్లు జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి తెలిపారు. ఆయన శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని రైతుల పొలాలకు పారుతున్న సాగునీటి కేఎల్ఐ కాలువలను చెరువులను సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన కేఎల్ఐ కాల్వలు రోడ్లు కల్వర్టుల మరమ్మతులు పెండింగులో ఉన్నాయని వాటి మరమ్మత్తులను త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మండల పరిధిలోని మాచినేనిపల్లి వెంకటాపూర్ ఉప్పల పహాడ్ గాజర తిప్పారెడ్డిపల్లి గ్రామాలరైతుల భూములకు సాగునీరు అందేందుకు అదనంగా 5వేల ఎకరాల అదనపు ఆయకట్టు కై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. చెరువుల మరమ్మతులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. కాల్వల నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం అందనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. వచ్చే సీజన్ వరకు పంట పొలాలకు సాగునీరు అందేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రాంత వాసి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈజి. శ్రీకాంత్ డిఈ దేవరాజ్ఏఈ జె.విశ్వనాథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి మధుకర్ రెడ్డి పరశురాములు అశోక్ రెడ్డి శంకర్ యాదవ్ హరీష్ రెడ్డి తిరుమలయ్య క్యామ మల్లయ్య బోజ్జ కృష్ణారెడ్డి వేమారెడ్డి కదారి వెంకటయ్య సతీష్ రెడ్డి జనార్ధన్ గువ్వ శివశంకర్ పాండు చంద్రశేఖర్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకుడు సత్యయాదవ్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బిజెపి యువకుడు సత్యయదవ్ అధ్వర్యంలో శనివారం సాయంత్రం 7 గంటలకు కొత్తగా నారాయణపేట డిఎస్పీగా నియమితులైన యన్ .లింగయ్యను శాలువాతో సన్మానించారు ఇందులో రతంగుపాండు రెడ్డి ,రఘువీర్ యాదవ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్‌న్యూస్:** హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏదుల ఎంపీటీసీ నరేందర్ ను ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు ఆస్పత్రి ఆవరణలో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ చికిత్సపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు మెరుగైన వైద్యం అందించాలని ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్న తమకు తెలుపాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ఎమ్మెల్యే వెంట గోపాల్ వెంకటయ్య జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
8008622757